# అరణ్యములో వినిపించిన ఒకని కేక

## యోహాను పరిచర్య, పరిశీలన

కాలము దాదాపు క్రీ. శ. 26; స్థలము, బేతనియకు అవతలనున్న యోర్దాను. సువార్త ప్రకటించేవానికి రమారమి 30 ఏండ్ల ప్రాయం. మృత సముద్రం యిరు ప్రక్కలున్న జనులను కదిలిస్తున్నాడు. యాజకులును, లేవీయులునుగల ఒక కమీటీ కూడివచ్చి "నీవు ఎవరవు?" అని అడిగారు (యోహాను 1:19బి). వారి ప్రశ్నకు కారణాలు ఎరిగిన యోహాను యిలా బదులిచ్చాడు: "నేను క్రీస్తును కాను" (యోహాను 1:20బి). ప్రశ్నించడంలో వారు యిలా అన్నారు:

> కాగా వారు – నీవెవరవు, నీవు ఏలీయావా అని అడుగగా అతడు – కాననెను. – నీవు ఆ ప్రవక్తవా అని అడుగగా – కానని ఉత్తరమిచ్చెను. కాబట్టి వారు – నీవెవరవు? మమ్ము పంపినవారికి మేము ఉత్తరమియ్యవలెను గనుక నిన్ను గూర్చి నీవేమి చెప్పుకొనుచున్నావని అతని నడిగిరి (యోహాను 1:21, 22).

దీనికి తిరిగి ఈ సూటియైన జవాబు వచ్చింది: "నేను ... అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము" (యోహాను 1:23ఎ).

"... అరణ్యములో కేకవేయు ఒకని శబ్దమని" తన్ను గూర్చి చెప్పుకున్నవాడు బాప్తిస్మమిచ్చు యోహాను.[1] అతని పదజాలము యెషయా 40 నుండి వచ్చింది. ఆ పదజాలం మెస్సీయాకు ముందుగా వచ్చువాని తెలుపుతుంది:

> ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా – అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి; ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి. ప్రతి లోయయు ఎత్తుచేయవలెను; ప్రతి పర్వతమును ప్రతికొండను అణచవలెను. వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను (యెషయా 40:3, 4).[2]

"అరణ్యములో కేకవేయు ఒకని శబ్దము" అనే ప్రయోగము యోహాను కార్య మంతటిని యోహాను 1:23లో సంక్షిప్తం చేస్తుంది: అన్నిటికంటె ముఖ్యంగా అతడు ఒకని శబ్దము; అతడు సందేశం లేక వర్తమానం కలిగియున్న మనిషి. ఆ వర్తమానము ప్రత్యేకమైన స్థలములో ప్రకటించవలసి ఉంది: అది అరణ్యంలో. యోహాను భౌతికమైన అరణ్యంలోనే ప్రకటించాడు. అయితే, "అరణ్యము" అని యెషయా 40లో సూచించబడింది బండలు, యిసుక మరియు తేళ్లు ఉన్న స్థలం కంటె కఠినమైనది. పాపాపు ఎడారిలో యోహాను ప్రకటించాడు. నిశబ్దంగా ఉన్న స్థలంలో అతడు ఒకని శబ్దముగా నుండ తెగించాడు.

అతడెట్టివాడో, అతని సందేశం ఈనాటికీ ఏవిధంగా నిలిచిందో అభినందించడానికి ఈ ప్రసంగంలో, యోహాను జీవితాన్ని గూర్చి సంక్షిప్తంగా చూద్దాం.[3]

## లోలత అనే అరణ్యంలో "నిన్ను నీవు నిరాకరించు" అని చెప్పిన ఒకని కేక

నేను యోహానును గూర్చి ఆలోచించేటప్పుడు, గాలితో రేగిన జుట్టు, ఎండతో మాడిన దేహమును గూర్చి ఆలోచిస్తాను. సున్నితముగాలేని అతని వస్త్రములు ఒంటె రోమములతో చేయబడ్డాయి. అతని మొలచుట్టు వెడల్పైన తోలుదట్టీ ఉంది. అతడు ఊరికి దూరంగా జీవించాడు. మిడతలు,[4] అడవి తేనెలను ఆహారంగా పుచ్చుకునేవాడు. తనను తాను ఉపేక్షించుకొనడానికీ, తనను తాను హద్దులో ఉంచుకొనడానికినీ (ఆశానిగ్రహానికిని) ప్రతిరూపంగా ఉన్నాడు.

ఈలాటి మనిషిని తయారు చేసినదేది? అందులో ఒక అంశం దైవాంశగల తలిదండ్రుల ప్రాబల్యం. అతని తండ్రి జెకర్యా అని పేరుగల ఒక యాజకుడు; అతని తల్లి ఎలీసబెతు (లూకా 1:5). వారి జీవితాలకు లూకా 1:6 సంక్షిప్తవర్ణన యిస్తుంది: "వీరిద్దరు ప్రభువు యొక్క సకలమైన ఆజ్ఞలచొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులైయుండిరి." ఈ వచనంలో ముఖ్యంగా కన్పించే పదము "వీరిద్దరు." కొందరికి దైవభక్తిగల తల్లి ఉంటుంది కాని దైవభక్తిగల తండ్రి ఉండడు. కొందరికి భక్తిగల తండ్రి ఉంటాడు గాని భక్తిగల తల్లి ఉండదు. యోహాను తల్లిదండ్రులైతే మాత్రం యిద్దరును దేవుని ప్రేమించి ఆయన సూత్రాల ప్రకారం నడుచుకునే వారు. అంతకంటె ఎక్కువైన స్వాస్థ్యం లేక వారసత్వం ఒక మనిషి కలిగియుండలేడు.[5]

మరో విశేషం దైవికమైన ఉద్దేశం: జెకర్యా ఎలీసబెతులు బిడ్డల కొరకు ఎలా తపించారో, దేవదూత జెకర్యాకు ఎలా ప్రత్యక్షమయ్యాడో, చివరకు ఎలీసబెతుకు యోహాను ఎలా జన్మించాడో నీకు జ్ఞాపకం ఉండవచ్చు.[6] ఒక వృద్ధుడైన యాజకునికి దేవదూత యిచ్చిన సందేశంపై దృష్టినిలుపుదాం:

> అప్పుడా దూత అతనితో – జెకర్యా భయపడకుము; నీ ప్రార్థన వినబడినది, నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహాను అను పేరు పెట్టుదువు. అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై, ద్రాక్షారసమైనను మద్యమైనను త్రాగక, తన తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై, ఇశ్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవుని వైపునకు త్రిప్పును. మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును; అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురనెను (లూకా 1:13–17).

యోహాను జీవితం ఆరంభమునుండి, తానెవడైయున్నాడో అతని జీవిత ఉద్దేశమేమిటో

ప్రశ్నలు కావు. ప్రతి బిడ్డ జీవితంలో దేవునికి ఒక పని ఉందని అతని తల్లిదండ్రులు చెప్పాలి.

మూడవ విశేషము దైవ భక్తితోకూడిన తర్ఫీదు. అతడు పొందిన తర్ఫీదును గూర్చి ఎక్కువగా చెప్పలేదు. అయినా జెకర్యా ఎలీసబెతులవంటి తల్లిదండ్రులు – దేవదూత తన విషయమైన సందేశాన్ని అతనికి వినిపించియుంటారని ఊహించడం కష్టంకాదు. లేఖన భాగానికి సంబంధించినంత మట్టుకు, అతని జీవితాన్ని గూర్చిన వేరైన వివరాలు యివ్వబడ్డాయి: "శిశువు ఎదిగి, ఆత్మయందు బలము పొంది, ఇశ్రాయేలునకు ప్రత్యక్షమగు దినమువరకు అరణ్యములో[7] నుండెను" (లూకా 1:80). మృత సముద్రము[8] చుట్టునున్న ఎడారి ప్రాంతానికి యోహాను ఎప్పుడు ఎందుకు వెళ్లెనన్న సంగతి మనకు తెలియదు – అయితే దేవుని జ్ఞానములో, అరణ్యము తన తర్ఫీదు క్యాంపుగా వాడుకున్నాడు. ఆ స్థావరంనుండి, ఒకప్పుడు గొప్ప పట్టణాలుగా[9] నిలిచియుండిన సొదొమ గొమొఱ్ఱాలను అతడు తిలకించగలడు–అవి సొంత కోరికలను తీర్చుకొనుటవలన కలిగిన ఫలితాల ఉదాహరణలుగా నిలిచాయి.

పిల్లలకు తల్లిదండ్రులు మంచి వాతావరణం కల్పించగోరతారు. ఆరోగ్యకరమైన పొందికతో కూడిన "మంచి వాతావరణంలో" తమ బిడ్డలు పెదగాలని తల్లిదండ్రులు వాంఛిస్తారు. యోహాను యొక్క ప్రారంభ వాతావరణం తూర్పు యూదయలోని, కొండసీమ. అక్కడ స్వయం శిక్షణను నేర్చుకొన్నాడు. ఆ ప్రాంతీయతనుండి, స్వయంలోలత (పాపము) అనే అరణ్యప్రాంతంలోనుండి "స్వయం ఉపేక్ష" అనే స్వరము వెలువడింది.

మనము నేడు ఆ స్వరమును వినగలమా? స్వయంలోలత[10] అనే లోకంలో మనము నివసిస్తున్నాం. మనకు యోహాను సందేశం ఎంతైనా అవసరం. ఎందుకంటె ప్రభువు యిలా అన్నారు: "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16:24).

వింతైన ఈ జీవిత తీరునుబట్టి (లూకా 7:33), యోహాను దయ్యము పట్టినవాడని కొందరన్నారు. హెచ్చరిక వాక్యాన్ని విని: మనకొరకు కాక యితరుల పట్ల మనకున్న అక్కరను బట్టి లోకం మనలను కూడా అలా అనే అవకాశముంది. అయినా అలాటి జీవితంలోని గొప్పతనాన్ని క్రీస్తు నొక్కి చెప్పారు. బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి మాట్లాడుతూ, తన శ్రోతలను ప్రభువు యిలా అడిగారు: "మరేమి చూడవెళ్లితిరి? ప్రవక్తనా? అవునుగాని ప్రవక్తకంటె గొప్పవానినని మీతో చెప్పుచున్నాను" (లూకా 7:25). సుఖ జీవమును యోహాను యిష్టపడలేదు; రాజులు తమ నగరులలో సుఖజీవనాన్ని గడపవచ్చు. ఈ అమోఘమైన ప్రతిపాదన కూడా యేసు చేశారు: "స్త్రీలు కనినవారిలో యోహాను కంటె గొప్పవాడెవడును లేడు" (లూకా 7:28ఎ). అరణ్యరోదన చేయు ఒక గొంతుకు ఎంత ప్రశస్త్యం ఇవ్వబడింది!

మన ప్రతి ఒక్కరి జీవితం యోహాను జీవితంతో పోల్చి చూచుకొని, "స్వయం క్రమశిక్షణ మరియు స్వయం ఉపేక్షతో కూడిన జీవితాన్ని జీవిస్తున్నామా?" అని ప్రశ్నించుకోవాలి.

## ఆత్మ సంతృప్తియనే అరణ్యములో "నీ శీలాన్ని మార్చుకో" అని ప్రకటించిన ఒకని కేక

"కాలము సంపూర్ణమైనప్పుడు"[11] "అరణ్యములోనున్న జెకర్యా కుమారుడైన యోహాను నొద్దకు దేవుని వాక్యము వచ్చెను" (లూకా 3:2). యోహాను జీవితంలో దేవుని వాక్యము ఒక గట్టి "ధ్వనిగా" వచ్చింది: – పరుగు పందెమునకు సిద్ధపడినవానికి ఒక పిస్టల్ శబ్దంగా, గుద్దులాటకు సిద్ధంగా ఉన్నవానికి ఒక గంటకొట్టిన శబ్దంగాను ఉన్నట్టు, ప్రత్యక్షమైన దేవుని వాక్యము యోహానుకు ప్రేరేపణను కలిగించింది.[12]

యోహాను వెంటనే ప్రకటించడానికి ఆరంభించాడు: "ఆ దినములయందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి – పరలోక రాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను" (మత్తయి 3:1, 2). మెస్సీయా కొరకును, ఆయన రాజ్యము కొరకును ప్రజలను ఆయత్తపరచడం అతని పనియైయుంది. వారు తమ జీవితాలను మలచుకోవాలని చెప్పడంలో ప్రసంగీకుడు ఏ మాటలను మింగివేయలేదు:

> అతడు తన చేత బాప్తిస్మము పొందవచ్చిన జనసమూహములను చూచి – సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధిచెప్పిన వాడెవడు? మారు మనస్సునకు తగిన ఫలములు ఫలించుడి – అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరనుకొన మొదలుపెట్టుకొనవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను (లూకా 3:7, 8).

బహుకాలంగా, కేవలం వారు యూదులైయున్నందుకే దేవుడు వారిని అంగీకరిస్తాడనే తప్పు ఆలోచనలతో జనులున్నారు. యోహాను సందేశం అలారం గడియారం వంటిదైయుండి నిద్రావస్థనుండి వారిని లేపుటకు ఉద్దేశింపబడినదై ఉంది. తమ జీవితాలలో ప్రధాన మార్పులు జరిగించుకొనక పోయినట్లయితే, వారు "దేవుని రాజ్యమునకు అపాత్రులయి" ఉంటారు (లూకా 9:62 చూడు).

> అందుకు జనులు – ఆలాగైతే మేమేమి చేయవలెనని అతని అడుగగా అతడు – రెండు అంగీలుగలవాడు ఏమియు లేనివానికియ్యవలెననియు, ఆహారముగలవాడును ఆలాగే చేయవలెననియు వారితో చెప్పెను. సుంకరులు బాప్తిస్మము పొందవచ్చి – బోధకుడా, మేమేమి చేయవలెనని అతని నడుగగా అతడు – మీకు నిర్ణయింపబడినదాని కంటె ఎక్కువ తీసికొనవద్దని వారితో చెప్పెను. సైనికులును – మేమేమి చేయవలెనని అతని నడిగిరి. అందుకు అతడు – ఎవనిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తిపొందుడని వారితో చెప్పెను (లూకా 3:10–14).[13]

నేడు మనకును నేరైన ఉపదేశం అవసరం. మనలను మేల్కొలిపి పరలోకమునకు సిద్ధపరచుటకు గాను మనకు ఉపదేశం అవసరం. ఏ పాపియు ఒప్పింపబడకుండునట్లు బహు సాధారణమైన మాటలతో మనం పాపాన్ని ఖండించవచ్చు. యోహాను సందేశమైతే సూటిగాను అచరణయోగ్యమైనదిగాను ఉంది.

లూకా 3:18 యిలా అంటుంది: "ఇదియుగాక అతడింకను, చాలా సంగతులు చెప్పి ప్రజలను హెచ్చరించుచు వారికి సువార్త ప్రకటించుచుండెను." "సువార్త" అంటె "మంచి వార్తయని." స్వార్థంగా ఉండవద్దు, మోసం చేయవద్దు, అధికార దుర్వినియోగం చేయవద్దు అనేది "సువార్త" ఎలా అవుతుంది? అది "సువార్త" ఎందుకంటె, అది స్వార్థాన్ని నశింపజేస్తుంది, తమ జీవిత విధానాన్ని తిరిగి పరీక్షించుకునేలా చేస్తుంది; దేవుడు తన కృపను కుమ్మరించ గలుగు ప్రజలుగా వారిని ప్రోత్సాహించుతుంది!

"ప్రేమకలిగి సత్యము" (సర్వసత్యము) చెప్పే జనులను మనం నిజంగా అభినందిస్తామా (ఎఫెసీ. 4:15; గలతీ. 4:16ను చూడు)? నేను అలా నిరీక్షిస్తాను. పిరికి వాడైన శస్త్ర వైద్యుని అవసరం ఎలా ఉండదో అలాగే పిరికి సువార్తికుడును అవసరముండదు. ఎక్కడ ఆ సందేశం అవసరమౌతుందో, అక్కడ "మీ నడవడిని మార్చుకోండి" అని ఎలుగెత్తి అరచే గొంతును వినడానికి ఇష్టపడతామని నా నిరీక్షణ (గలతీ. 6:1; యాకోబు 5:19, 20లను చూడు).

## అనుమానంగల అరణ్యంలో "విశ్వసించు" అన్న కేక

ఒకనాడు, యోర్దాను తీరాన యోహాను ప్రకటించుచుండగా, అతనిచే బాప్తిస్మం పొందడానికి ప్రభువైన యేసు వచ్చారు. నీకు ఈ కథ తెలిసి ఉండవచ్చు: క్రీస్తుకు యోహాను బాప్తిస్మమివ్వడానికి వెనుకాడడం, యిప్పటికి కానిమ్మని ప్రభువు అతనికి తెలపడం, ఆయన బాప్తిస్మం పొంది ఒడ్డునకు వస్తూ ఉండగా దేవుడు ఆయనను గూర్చి సాక్ష్యమివ్వడం, పరిశుద్ధాత్మ పావురములా ఆయన మీదికి దిగిరావడం వంటి కార్యాలన్నీ జరిగిపోయాయి (మత్తయి 3:13–17).[14]

ఎవరికొరకు తాను మార్గం సరాళం చేస్తున్నాడో ఆ మెస్సీయా నిజంగా ఈ యేసేనన్న సంగతి జరిగిన ఋజువులవలన యోహాను మనస్సులో స్థిరమైపోయింది! ఆ సమయం నుండి, యోహానుకు ప్రియమైన సందేశం: "ఇదిగో, దేవుని గొఱ్ఱెపిల్ల"!

> మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి – ఇదిగో లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల (యోహాను 1:29).

> మరునాడు మరల యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా అతడు నడుచుచున్న యేసు వైపు చూచి–ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను (యోహాను 1:35, 36).

యేసు మంచివాడని, గొప్ప బోధకుడని మాత్రం యోహాను ప్రభువును గూర్చి ప్రకటించలేదు; ఆయన మన పాపములకొరకైన బలియని, ఆయన ద్వారానే మనము రక్షింపబడగలమనియు అతడు ప్రకటించాడు!

అవిశ్వాసము అనుమానము తాండవించియున్న లోకమందు, తేటైన యోహాను విశ్వాసపు పిలుపు యింకను వినబడవలసిన అవసరముంది. యేసు దేవుని కుమారుడైన

క్రీస్తు! నరునికి ఆయన మాత్రమే ఏకైక నిరీక్షణయైయున్నాడు! యోహాను ఎంతటి ఒప్పుదలతో ప్రకటించాడో దానిని మనం కూడా అంతే ఒప్పుదలతో ప్రకటించుదాం!

## అహంభావపు అరణ్యంలో “దీనమనస్సు కలిగియుండుడి” అని వినిపించిన కేక

ప్రభువైన యేసుకు బాప్తిస్మమివ్వడం యోహాను పరిచర్యకు శిఖరాగ్రమైయుంది. ఆ సమయానికి, ప్రాథమికంగా అతని పని ముగిసిపోయింది. అప్పటినుండి, అతని పరిచర్య వెనుకకు తగ్గింది మెస్సీయాకు మార్గం సిద్ధపరచువాడుగా, యోహానుకు ప్రాథమికమైన మూడు బాధ్యతలుండేవి: మెస్సీయకు మార్గం సిద్ధపరచడం, మెస్సీయాకు[15] మార్గం సరాళం చేయడం; తరువాత మెస్సీయ మార్గం నుండి తప్పుకొనడం! అది యోహానుకు సమ్మతమే: దేవుడు తన కొరకు ఏమి సంకల్పించాడో దానిని నెరవేర్చడానికి అతడు సిద్ధంగానే ఉన్నాడు.

యోహాను 3కు నాతోకూడ రా. అక్కడ యోహానుని నిజమైన గొప్పతనం బయటపడుతుంది. క్రీస్తుకుగల ప్రజాభిమానం హెచ్చుగుట ఆరంభమైనప్పుడు, యోహాను శిష్యులు తన వద్దకు వచ్చి అతనితో యిలా అన్నారు: “– బోధకుడా, యెవడు యొర్దానుకు అవతల నీతో కూడ ఉండెనో, నీవెవని గూర్చి సాక్ష్యమిచ్చితివో, ఇదిగో, ఆయన బాప్తిస్మమిచ్చుచున్నాడు: అందరు ఆయన యొద్దకు వచ్చుచున్నారని అతనితో చెప్పిరి” (26 వ.). వారి మాటల్లో ఉన్న అసూయను నీవు వినగలవా? ఇంతకు వారేమన్నారంటే – “ఒకప్పుడు ప్రతి ఒక్కడు మన వద్దకే వచ్చేవారు, కాని యిప్పుడు వారు ఆయన యొద్దకు వెళ్లుతున్నారు. ఒకప్పుడు మనం కేంద్రం, యిప్పుడు దృష్టి అంతా ఆయన మీదికి మరలింది. నీవు ఆయనకు బాప్తిస్మమిచ్చావు కదా, అది నిన్ను ఆయనకంటె గొప్ప చేస్తుందని వారికి తెలియదా?”

సైన్యాధిపతుల మధ్య చెలరేగిన అసూయవలన పోరాటాలు ఓటమిని చవిచూచాయి. శిష్యుల అసూయను యోహాను ప్రోత్సహించియున్నట్లయితే, ఆరంభదశలో ఉన్న క్రీస్తు ఉద్యమానికి ముప్పువాటిల్లియుండవచ్చు. వారి ఫిర్యాదుకు యోహాను ప్రత్యుత్తరాన్ని ఆలకించు, ఆశ్చర్యపడగలవు. క్రీస్తు విజయము దేవుని చిత్తమని మొదటిగా అతడు తెలియజేశాడు: “తనకు పరలోకమునుండి అనుగ్రహింపబడితేనే గాని యెవడును ఏమియు పొందనేరడు.” (27 వ). జరుగుతున్నది తనకు ఆనందాన్ని కలిగిస్తుందని యోహాను అప్పుడు నొక్కి చెప్పాడు:

> నేను క్రీస్తును కాననియు, ఆయన కంటె ముందుగా పంపబడినవాడనే అనియు చెప్పినట్టు మీరే సాక్షులు. పెండ్లికుమార్తెగలవాడు పెండ్లికుమారుడు; అయితే నిలువబడి పెండ్లికుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లి కుమారుని స్వరమువిని మిక్కిలి సంతోషించును; ఈ నా సంతోషము పరిపూర్ణమైయున్నది (28, 29 వచనాలు).

చివరిగా, అతడు ఈ విశేషమైన మాటలు పలికాడు: “ఆయన హెచ్చవలసియున్నది

నేను తగ్గవలసియున్నది" (30 వ.). అలాంటి మాటలు పలికి అలాటి భావం కలిగి ఉండడానికి అతడు మహా గొప్పవాడై యుండాలి!

విజయవంతులైన అనేకమంది సువార్తికులు యోహానుపట్ల సందిగ్ధంతో సతమతమౌతున్నారు. వారు అంగీకరించినా అంగీకరించకున్నా- వారు అతని గురించి చెప్పుకుని ఆనందపడతారు. గౌరవముగల సువార్తికులు వృద్ధులైనప్పుడు, వారికి తక్కువ పిలుపులు వస్తాయి. యౌవనులైన సువార్తికుల మీదికి దృష్టి మరలుతుంది. "అది మంచిది వారు హెచ్చవలసియుంది మనం తగ్గవలసియుంది. దేవుడు వారితో ఉండును గాక" అని చెప్పడానికి మనకు ఎంత కష్టం!

తమ అహముతో పోరాడేవారు కేవలం సువార్తికులు మాత్రమే కాదు. మనకు రావలసిన పొగడ్త యితరులు పొందితే ఏమౌతుంది? ఇతరులకు ఉద్యోగాలు గాని ప్రమోషన్లుగాని వస్తే ఎలా ఉంటుంది? వారి విషయమై మనం ఆనందిస్తున్నట్టు యథార్థంగా పలుకగలమా? "వారు హెచ్చవలసియుంది, మనం తగ్గవలసియుందని నిష్కళంకంగా చెప్పగలమా?"

మనలో కొందరికి యింతకంటె గొప్పసవాలు ఏదీలేదు. "అహంకారులను ఎదిరించి దీనులకు కృపదయచేయువాడు" దేవుడని గుర్తుంచుకో (యాకోబు 4:6బి). అహంకారుల[16] లోకంలో "దీనులైయుండుడి" అని కేకవేసిన యోహానులా ఉండ దేవుడు మనకు సహాయము చేయును గాక.

## పిరికితనం గల లోకంలో "ధైర్యవంతులై యుండుడి" అని వినిపించిన కేక

యోహాను జీవితంలో యింకా యితరమైన సంగతులను చదువవచ్చు.[17] కాని అతని జీవితంలోని చివర ఘట్టంతో దీన్ని ముగిస్తాం. అతడు ప్రసంగము సూటిగాను, ఆచరణయోగ్యమయ్యిందిగాను ఉన్నట్టు ఆరంభించాం. అది చాలా వ్యక్తిగతమైనది. రాజైన హేరోదుతో తనకు కలిగిన పరిస్థితికంటె మించిన ఉదాహరణ ఏదీ లేదు.

> ... చతుర్థాధిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును, యోహాను అతనిని గద్దించినందుకు (లూకా 3:19).

> ... నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయము కాదని యోహాను చెప్పగా, హేరోదు ఆమె నిమిత్తము యోహానును పట్టుకొని బంధించి చెరసాలలో వేయించియుండెను (మత్తయి 14:3, 4).

యోహాను హేరోదుల మధ్య సంఘర్షణ ఎలా జరిగిందో మనకు తెలియదు. హేరోదు యోహాను ప్రసంగం వినవచ్చుడా?[18] (తన రాజ పరివారముతో జన సమూహాల వెనుక కూర్చుండి హేరోదు వినియుండవచ్చునని నా ఊహ). లేక యోహాను యొక్క రాజనగరునకు వెళ్లి వచ్చాడా? (హేరోదు రాజ స్థానంలో నిలిచి తన సందేశాన్ని వినిపించి

నట్టుగా కూడా నేను ఊహించగలను). ఏదియేమైనా, మనకు వివరాలు తెలియ లేదు. హేరోదియతో తన వివాహం మంచిదికాదని యోహాను అంటునే ఉన్నట్టు గ్రీకు మూలం సూచిస్తుంది.

దీనికి ధైర్యం కావాలి, గొప్ప ధైర్యం కావాలి. హేరోదు పలుకుబడి గలిగిన వ్యక్తి మాత్రమే కాదు, ముఖ్యమైన వ్యక్తి. అతడు చతుర్థాధిపతి. అట్టివానిని వ్యక్తిగతంగా గద్దించడం చిన్నపని కాదు. ప్రసంగవేదిక చాటున నిలిచి పాపాన్ని సామాన్యంగా ఖండించడం ఒకవంతు అయితే, "నీవు తప్పు"[19] అని ఒకనికి వ్యక్తిగతంగా చెప్పడం మరోవంతు. హేరోదును హేరోదియయు వారేమి వినగోరుతున్నారో వాటిని వినడం కాదు, ఏది వినకూడదో ఆ సమాచారాన్ని చెప్పడానికి యోహానుకు ధైర్యం కావాలి. "సువార్త సందేశం" అనేకులను బాధించదు. "హేరోదియను హేరోదు ఉంచుకొనడం (తప్పు) న్యాయం కాదు" అని యోహాను చెప్పడం అనేక మంది శ్రోతలకు అభ్యంతరం కలిగించును. అయినా, యోహానైతే "ఆమెను ఉంచుకొనుట నీకు ధర్మము కాదని" హెచ్చరించాడు. దానికి అతని శ్రోతకు అభ్యంతరం కలిగింది! తన మాటలు తన ప్రాణానికే ముప్పు అన్న విషయం ఆ ప్రవక్తకు తెలిసియుండాలి. పర్యావసానాలను ఎదుర్కోకుండ హేరోదియవంటి హేరోదు ఉంపుడుకత్తెకు కోపం తెప్పించలేదు.[20] యోహాను "గాలికి కదలుచున్న రెల్లు" కాదని ప్రభువు తెలిపారు (మత్తయి 11:17). అయితే, అతడు పాపానికి వ్యతిరేకంగా స్వరం ఎత్తుటలో స్థిరమైన ధైర్యముగల దేవుని ప్రవక్తయై యున్నాడు!

మరోసారి, అందుకు ఫలితంగా వచ్చిన వివరాలు నీకు తెలిసియుండవచ్చు: యోహాను ఎలా చెరసాలలో వేయబడింది, పగతీర్చుకోవాలనే హేరోదియ[21] కోర్కెమేరకు హేరోదు చేయించిన విందులో హేరోదియ కుమార్తె నాట్యమాడడం, ఆమెకిచ్చిన మాటను బట్టి మత్తుడైయున్న హేరోదు యోహానును చంపించడం జరిగిపోయాయి. మానవ పారంపరను బట్టి, హేరోదియ యొద్దకు యోహాను తలను తెచ్చినప్పుడు, పొడవైన సూదిని ఆ ప్రవక్త నాలుకగుండా దూర్చి – "ఆమెను ఉంచుకొనుట నీకు ధర్మముకాదని నీవిక ఎన్నడు పలుకవు" అని ఆమె కేకలు పెట్టిందట!

హేరోదియ యోహానును నోరు మూయించినట్టు తలచి ఉండవచ్చు కాని, ఆమె ఆ పనిని చేయలేదు. ధైర్యవంతుడైన వాని స్వరాన్ని ఆపడం జరుగని పని. బాప్తిస్మమిచ్చు యోహాను మరణం హేరోదు మనస్సును పీకుతుంది. మరియు ప్రభువైన యేసు పనిని గూర్చి అతడు విన్నప్పుడు, యేసే మృతులలోనుండి లేచిన యోహాను అనే భావన అతని వెంటాడింది (మార్కు 6:14). యోహాను కొంత కాలంగా చనిపోయి ఉన్నా, అతని ప్రభావం ఎంత గొప్పగా ఉందంటే, తన్ను ప్రశ్నించిన వారికి బదులివ్వడానికి ప్రభువు అద్భుతాలు చేయవలసివచ్చింది (మత్తయి 21:23–27; లూకా 20:2–8).

యోహాను వంటి ధైర్యం దేవుడు మనకు ప్రసాదించును గాక: పాపమునకు వ్యతిరేకముగా హెచ్చుస్థాయిలో ఉన్నా, తక్కువ స్థాయిలో ఉన్నా – మాటలాడు ధైర్యం; వ్యక్తిగతంగా తమ పాపముల విషయమై ప్రజల వద్దకు వెళ్లడానికి; ప్రజలకు కావలసిన లేక అవసరమైన దాన్ని మాటలాడడానికి, వారు కోరే దాన్ని మాట్లాడడానికి కాదు సుమీ – నీతి కొరకు, రైటు కొరకు నిలబడడానికి – దానికి పర్యవసానమేమైయున్నా – అనవసరం. "నీవు

మరణించవలసివచ్చినా, నీవు నమ్మకంగా ఉన్నట్టయితే, నేను నీకు జీవకిరీట మిస్తానని" ప్రభువు అంటున్నారు (ప్రకటన 2:10; New Century Version).

## ముగింపు

యోహాను "అరణ్యములో వినిపించిన ఒకని కేక":

... లోలత అనే అరణ్యంలో "నిన్ను నీవు నిరాకరించు" అని చెప్పిన ఒకని కేక.
... ఆత్మ సంతృప్తియనే అరణ్యములో "నీ శీలాన్ని మార్చుకో" అని ప్రకటించిన ఒకని కేక.
... అనుమానంగల అరణ్యంలో "విశ్వసించు" అన్న కేక.
... అహంభావపు అరణ్యంలో "దీనమనస్సు కలిగియుండుడి" అని వినిపించిన కేక.
... పిరికితనం గల లోకంలో "ధైర్యవంతులై యుండుడి" అని వినిపించిన కేక.

అలాటి కేకగా ఉండుట యోహానుకు ఎలా సాధ్యమయ్యింది? అతని రహస్యమేమి? దేవునికి తనను తాను సమర్పించుకొని ఆయన చిత్తం జరిగించడానికి తనను తాను అప్పగించుకున్నాడు. ఆ విధంగా అతడు భిన్నంగా ఉండ సాహసించాడు. ఇతరుల నోళ్లు మూయింపబడిన చోట అతడు మాట్లాడాడు

యోహాను వంటి అనేకమంది స్త్రీ పురుషులను దేవుడు మనకు ప్రసాదించును గాక, మనం యోహానులా ఉండ దేవుడు మనకు సహాయము చేయును గాక![22]

---

సూచనలు

[1]"బాప్తిస్మ మిచ్చు" అనే మాట నీవు వివరించ గోరవచ్చు. "క్రీస్తు జీవితం, భాగం1"లోని నోట్స్ రివ్యూ చేయి. [2]మార్గం సిద్ధపరచే, సరాళం చేసే వారిని గూర్చి – రోడ్డును సిద్ధపరచి దానిపై రాజులు నడిచేలా చేసే వారిని గూర్చి నీవు వివరించవచ్చు. [3]ఎవరికి ఘనత చెందాలో వారికి యివ్వలేనందుకు క్షమించండి. [4]మిడతలు అంటే మిడతలే – గడ్డిని తినేవి. [5]ఈలాటి స్వాస్థ్యం కొరకు దేవునికి కృతజ్ఞుడను: నీవు కూడా దీవింపబడియుంటె దానిని తెలుపు. [6]ఈ కథ వివరాలకొరకు "క్రీస్తు వస్తున్నారు!" "క్రీస్తు జీవితం, భాగం2లో" – నీ శ్రోతలకు కథ తెలియకపోతే కొద్ది నిమిషాలు దాన్ని వివరించు. [7]లూకా 1:80లో "అరణ్యము" అని తర్జుమా చేసింది యోహాను 1:23లోని "ఎడారియే." [8]తాను యింకను లేత ప్రాయముగలవాడైనప్పుడే అతని తల్లిదండ్రులు మృతినొందారని అందువలన అతడు అరణ్య ప్రదేశానికి వెళ్లాడని కొందరు ఊహిస్తారు. [9]యొర్దాను నది మృత సముద్రములో కలిసేచోటు సొదొమ గొమొఱ్ఱాలు ఉండేవని కొందరు పండితులు నమ్ముతారు. [10]విలాసాల్లో ఉన్నవారికి దీన్ని వర్తింపజేయవచ్చు.

[11]గలతీ. 4:4. [12]నీవు నివసించు ప్రాంతంలోని ప్రజలకు పరిచయమైన ఉదాహరణను ఉపయోగించు. [13]యోహాను మాటలను మీ శ్రోతలకు వర్తింపజేయుము. (సంతృప్తికలిగియుండండి). [14]యేసు బాప్తిస్మం గురించి "క్రీస్తు జీవితం, భాగం 1లో" చర్చింపబడింది. [15]ఈ ప్రతివాదన Charles R. Swindoll, *John The Baptizer* (Anaheim, Calif.: Insight Living, 1991), 3. నుండి సేకరించబడింది. [16]యోహాను దీనమనస్సు వెలుగులో – తాను ఎన్నడు కోరని స్థితికి కొందరు అతని హెచ్చించారు. యోహాను దినాల్లో సంఘ/రాజ్యము స్థాపింపబడలేదు. మత్తయి 14లో అతని

మరణం చర్చించబడింది, మత్తయి 16లో సంఘ/రాజ్యపు వాగ్దానం చేయబడింది. "క్రీస్తు జీవితం, భాగం 2లో" 7:28లోని కామెంట్లు చూడు. [17]యోహాను ప్రభువును సందేహించిన సంగతి యిందులో చర్చింపబడలేదు. అది యిక్కడ సరిపోదు. "యేసు లక్ష్యపెట్టునా?" "క్రీస్తు జీవితం, భాగం 2లో" చూడు. హేరోదు యోహాను మాటలను వినగోరినట్టు మార్కు 6:20 అంటుంది. [19]చెప్పిన విషయాలను కొన్ని సార్లు మరల మరల చెప్పాను. అందునుబట్టి సత్యం నొక్కి చెప్పినట్టు జరిగింది. [20]హేరోదు హేరోదియలు – క్రొత్త నిబంధనలోని ఆహాబు జెజెబెలుగా పిలువబడ్డారు.

[21]నీ శ్రోతలకు కథ తెలియనట్టయితే కొద్దిగా చర్చించు. "క్రీస్తు జీవితం, భాగం 3లో" "విజయములోని అపాయం" అనే పాఠాన్ని చదువు. [22]నీవు ఈ పాఠమును ప్రసంగముగా ఉపయోగించితే శ్రోతలు ప్రభువునకు సమర్పించుకొనుటకు క్రొత్త నిబంధనలో పిలువబడిన సువార్త పిలుపుకు విశ్వాస విధేయతల ద్వార సమర్పించుకోవాలని నొక్కిచెప్పు. (మార్కు 16:15, 16; అపొ. 2:38). "నేను నా జీవితమును నీకిస్తున్నాను, నీవు చేయమన్నదెల్లా నేను చేయుదును" అని ప్రభువునకు ప్రత్యుత్తరమిచ్చునట్లు.